క్లుప్తంగా

నియామకం



కవాడిగూడ: తెలంగాణ రాష్ట్ర భజరంగ్‌సేన మందిర్‌మర్ రాష్ట్ర సెక్రటరీగా కవాడిగూడకు చెందిన బీజేపీ సీనియర్ నేత తొలుపునూరి రమేష్‌గౌడ్ నియమితులయ్యారు. అధ్యక్షుడిగా కె.సంజయ్‌కుమార్, నగర యూత్ అధ్యక్షుడిగా మల్లికార్జున్‌యాదవ్, నగర కార్యదర్శిగా రాంచందర్‌లు నియమితులయ్యారు. ఈ మేరకు వారి నియామకాన్ని భజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్‌ప్రసాద్ ఆదివారం ప్రకటించి వారికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్, భజరంగ్‌సేన మందిర్‌మర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక మహేష్‌కుమార్‌లు మాట్లాడుతూ.. ఒక మతానికి చెందిన వారిని ప్రేమ పేరుతో మైనర్ బాలికలు, యువతులను మోసం చేస్తున్నారని, యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తున్నారని ఆరోపించారు. వీటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పిల్లలకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, రంజనీదేవీ, మనోజ్, రాజేందర్‌లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చండీహోమం



చండీహోమంలో పాల్గొన్న ఆలయ ఈవో కె.సాంబశివరావు తదితరులు

నల్లకుంట: పౌర్ణమి సందర్భంగా నల్లకుంట శంకరమఠంలో శారదామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం శక్తి గణపతికి ఆదిపూజ చేసి చంద్రమౌళీశ్వరస్వామి, శంకర భగత్పాదులకు విశేష పూజలు జరిగాయి. శారదామాతకు కుంకుమార్చన, యాగశాలలో వేద మంత్రోచ్ఛరణల మధ్య చండీహోమం చేపట్టారు. ఈ సందర్భంగా పండితులు నవధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, అమ్మవారికి సమర్పించారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేశారు.

లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద..

కవాడిగూడ: లోయర్ ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో మాఘపౌర్ణమి, ఆలయ వార్షికోత్సవం సందర్భంగా చండీహోమం, కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గౌతమ్‌కుమార్ పటేల్, ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.సాంబశివరావు, ఆలయ ముఖ్య అర్చకులు స్వాతిక్‌శర్మ, రాజేష్‌శర్మతో వేదపండితులు ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ సిబ్బంది సత్యనారాయణ, లక్ష్మీనర్సింహ్మారెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కంటి సమస్యలు రాకుండా చూసుకోవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఆర్.పల్లవి గుప్తారెడ్డి

చిక్కడపల్లి: కంటి సమస్యలను రాకుండా ప్రతి ఒక్కరూ వైద్యుల సలహాలు తీసుకోవాలని ఆద్య ఐ కేర్ సెంటర్ ఫౌండర్ డైరెక్టర్, ప్రముఖ నేత్ర వైద్య నిపుణురాలు ఆర్.పల్లవి గుప్తారెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం గాంధీనగర్‌లోని సెయింట్ పాల్స్ హై స్కూల్‌లో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి పైగా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వసుంధర, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరణ

చిక్కడపల్లి: పార్కుకు విద్యుత్ కనెక్షన్ కట్ కావడంతో స్పందించి పునరుద్ధరించామని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మొక్కలు ఎండిపోతున్నాయని పీపుల్స్ పార్క్ రెసిడెన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ వినతితో ఆమె స్థానికులతో కలిసి పర్యటించారు. కార్పొరేటర్ అధికారులతో మాట్లాడి విద్యుత్ సరఫరా చేయించారు. పార్క్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ఉద్యానవన అధికారులతో చర్చించి అభివృద్ధికి కృషి చేస్తానని అసోసియేషన్ సభ్యులకు ఆమె హామీ ఇచ్చారు. బీజేపీ నగర యువనాయకులు వినయ్‌కుమార్, నర్సింగ్‌రావు, అసోసియేషన్ అధ్యక్షులు గంగరాజు, సభ్యులు శివకుమార్, రజనీకాంత్, మోహన్‌గౌడ్, రమేష్, ప్రవీణ్, జయమ్మ పాల్గొన్నారు.

గడపగడపకు భారత్ జోడో సందేశం



మాట్లాడుతున్న యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌యాదవ్

ముషీరాబాద్: ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర సందేశాన్ని రాష్ట్రంలోని బీఆర్ఎస్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గడపగడపకు తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు దేశ ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు.

- ఏఐసీసీ ఆదేశాలతో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సోమవారం నుంచి ములుగు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చేపట్టనున్న యాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.
- ములుగు నియోజకవర్గం నుంచి జరిగే యాత్రకు నగరం నుంచి తరలివెళ్లాలన్నారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిల యాత్రకు సంబంధించిన వివరాలను ముషీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.
- నియోజకవర్గంలోని రాంనగర్, అడిక్‌మెట్, ముషీరాబాద్, భోలక్‌పూర్, గాంధీనగర్, కవాడిగూడ డివిజన్‌లలో రెండు నెలల పాటు కాంగ్రెస్ యాత్ర కొనసాగుతుందన్నారు.
- ఈ మేరకు యాత్రకు సంబంధించిన ప్రత్యేక కమిటీని వేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో ముషీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు.
- పెండింగ్‌లో ఉన్న కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీలను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ యాత్రకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు కల్పనాయాదవ్, వాజీద్ హుస్సేన్, రాష్ట్ర నాయకులు రుషికేశ్వర్, గుర్రం శంకర్, అనిల్‌కుమార్‌యాదవ్, కవిత, సోహేల్, వెంకట్, లక్ష్మణ్, అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ 'హాత్ సే హాత్ జోడోయాత్ర'



నల్లకుంట: ఏఐసీసీ దేశాల మేరకు కాంగ్రెస్ ఓబీసీ సెల్ స్టేట్ కో– ఆర్డినేటర్ సాయి నితీష్‌గౌడ్ ఆధ్వర్యంలో నల్లకుంట డివిజన్ పరిధిలో హాత్ సే హాత్ జోడో యాత్రను చేపట్టారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ఓబీసీ విభాగం చైర్మన్ శ్రీకాంత్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలో రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్ర సాహసోపేతమైందన్నారు. దేశ సమైక్యత, సమగ్రతను కాపాడాలని పిలుపునిచ్చిన ఆయన దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపారన్నారు. దేశం సమైక్యంగా ఉండాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. యువత రాజకీయాల్లోకి వచ్చి తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలని సూచించారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సద్దాం, యువజన కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శులు సోహైల్, నర్సాగౌడ్, ఓబీసీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ ప్రదీప్‌గౌడ్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గం ఉపాధ్యక్షుడు సంపత్‌యాదవ్, డివిజన్ నాయకులు హరికృష్ణగౌడ్, నవీన్, రాజేందర్‌సింగ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు నూతన వేతన ఒప్పందాన్ని అమలు చేయాలి



ముషీరాబాద్: ఆర్టీసీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నూతన వేతన ఒప్పందం అమలు చేయాలని ఆర్టీసీ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి హనుమంతుముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యానగర్ సంఘం కార్యాలయంలో ఆదివారం కార్మిక సంఘాలైన టీజేఎంయూ, బీడబ్ల్యూయూ, కేఎస్, కేపీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీ సంస్థ మనుగడ సాగించాలంటే ప్రస్తుత వార్షిక బడ్జెట్ రూ.6 వేల కోట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆదుకోకపోతే ఆర్టీసీ కార్మికులకు వేతనాలు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేసిన 1వ తేదీన కార్మికులకు వేతనాలు చెల్లించే పరిస్థితి లేదన్నారు. కార్మిక సంఘాల నాయకులు సుద్దాల సురేష్, యాదగిరి, శ్యామలయ్య, శివకుమార్, పీ.కె.ఎం.మూర్తి, బాలస్వామి, రాములు, సుధాకర్ తదితరులున్నారు.

ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మహాసభలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మహిళాసంఘం నేతలు

ముషీరాబాద్: ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 7,8 తేదీల్లో మహబూబాబాద్‌లో జరగనున్నాయని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహ కార్యదర్శి అనురాధ తెలిపారు. ఆదివారం విద్యానగర్‌లో మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంధ్య, జాతీయ ఉపాధ్యక్షులు రమాసుందరి, ప్రముఖ మేధావి, ఆదివాసీ హక్కుల ఉద్యమ నేత సోనీసోరీ, న్యూ డెమాక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వర్‌రావు, ఐలయ్య తదితరులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సరళ, ప్రధాన కార్యదర్శి భారతి, ఉపాధ్యక్షురాలు విజయ, జిల్లా నాయకురాలు రేణుక తదితరులు పాల్గొన్నారు.

'ఎన్‌టీఆర్ యుగపురుషుడు'



అవార్డు గ్రహీతలతో హీరో సుమన్

చిక్కడపల్లి: ఎన్‌టీఆర్ యుగపురుషుడని ప్రముఖ సినీనటుడు సుమన్ అన్నారు. శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్ట్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం త్యాగరాయగానసభ కళాదీక్షితులు కళావేదికలో ఎన్‌టీఆర్ శతజయంతి వేడుకల్లో భాగంగా ఎన్‌టీఆర్ కళారత్న అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. తెలుగు జాతి, తెలుగు ఖ్యాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన ఎన్‌టీఆర్ గొప్ప మానవతామూర్తి అని కొనియాడారు. అనంతరం అవార్డు గ్రహీతలు డాక్టర్ నాగయ్య, నారాయణరావు, అనీష, వెంకటేశ్వర్లు తదితరులను ఘనంగా సత్కరించారు. సినీ దర్శకులు మహేష్, చంద్, కె.మురళీమోహన్‌రాజు, పేర్నపాటి శ్రీరామరాజు, వై.చంద్రశేఖర్, కుమారస్వామి, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో ఓసీ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న ఓసీ సామాజిక సంఘాల సమైక్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

కవాడిగూడ: ఓసీ కార్పొరేషన్ ఏర్పాటుకు బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షులు రామారావు, రెడ్డి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అప్పమ్మ, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, జైపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, కమ్మ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం దోమలగూడలోని ఓసీ సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యమ కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. అనంతరం ప్రతినిధులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రెండు దఫాలుగా ఓసీ సామాజిక సంఘాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ఇచ్చిన హామీలు నిలపెట్టుకోకపోతే జేఏసీ ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

- ఓసీ సామాజిక వర్గాల పేదల అభ్యున్నతికి ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నేటికి నేరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు.
- పలు దఫాలుగా సమస్యల పరిష్కరించాలని మంత్రులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గాల పేదల సంక్షేమానికి రూ.5 వేల కోట్లతో చట్టబద్ధమైన ప్రత్యేక రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సంఘాల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు.

9, 10 తేదీల్లో సుకన్య సమృద్ధి యోజన.. ఖాతాల మహా మేళా

కాచిగూడ: తపాలా శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న అమ్రిత్‌పెక్స్ –2023 ఉత్సవాల్లో భాగంగా అన్ని పోస్టాఫీసుల్లో సుకన్య సమృద్ధి యోజన ఖాతాల మహా మేళాను ఈ నెల 9, 10 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తపాల శాఖ సౌత్–ఈస్ట్ పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ టీఏవీ శర్మ తెలిపారు. శనివారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. సుకన్య సమృద్ధి ఖాతాలకు భారత ప్రభుత్వం 7.6 శాతం చక్రవడ్డీ అందిస్తున్నారని, ఖాతాలో నిజమైన మొత్తం సొమ్ము మీద ఆదాయపు పన్ను మినహాయింపు పొందవచ్చన్నారు. పదేళ్ల వయస్సు లోపు ఉన్న ఆడపిల్లల తల్లిదండ్రులంతా పాప జనన ధృవీకరణ పత్రం, తల్లీ లేదా తండ్రి ఆధార్, పాన్ కార్డు, రెండు పాస్ పోర్ట్‌సైజ్ ఫోటోలు, రూ. 250తో గరిష్టంగా ఒక కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లకు ఖాతా తెరిచే అవకాశం ఉందన్నారు. నిత్యం ప్రజలకు వివిధ రకాల సేవలు అందించే తపాలా శాఖ వారు ఈ సారి జరుగనున్న మహా మేళాలో ఆడపిల్లల తల్లిదండ్రులు ఖాతాలు తెరిచి, బాలికల మంచి భవిష్యత్తుకు తోడ్పడాల్సిందిగా ఆయన పిలుపు నిచ్చారు. సౌత్–ఈస్ట్ పోస్టర్ డివిజన్ పరిధిలో 2 హెడ్ పోస్టు ఆఫీసులు, 64 సబ్ పోస్ట్ ఆఫీసులు, 80 బ్రాంచ్ పోస్టాఫీసుల్లో ఈ సదుపాయాన్ని అందిస్తున్నామన్నారు. మరిన్ని వివరాలకు మీ దగ్గరలో ఉన్న ఏదైనా పోస్ట్ ఆఫీసును సందర్శించి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో పారిశుద్ధ్య పనులు



ఇందిరానగర్‌లో వ్యర్థాలను తొలగిస్తున్న దృశ్యం

నల్లకుంట: ఇందిరానగర్ బస్తీలో గత కొంత కాలంగా పారిశుద్ధ్య సమస్యలు నెలకొన్నాయి. వీధుల్లో పేరుకుపోయిన ఇళ్ల నిర్మాణ వ్యర్థాలు, మట్టికుప్పలు, చెత్తా చెదారం నిండిపోవడంతో ఈగలు, దోమల వ్యాప్తితో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీంతో బస్తీవాసులు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించిన ఆయన ఆదివారం బస్తీలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగింపజేశారు. బీఆర్ఎస్ నాయకులు సంతోష్, బస్తీ వాసులు ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



చిక్కడపల్లి: ప్రైవేట్ రవాణా, ఆటోకార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 14న ఇందిరాపార్కు వద్ద భారతీయ ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ (బీపీటీఎంఎం), బీఎంఎస్ ఆధ్వర్యంలో మహాధర్నాను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆర్టీసీక్రాస్‌రోడ్స్‌లోని బీఎంఎస్ నగర కార్యాలయం శ్రమశక్తిభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మహాసంఘ్ జాతీయ ప్రధానకార్యదర్శి రవిశంకర్, బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, బీఎంఎస్ ఆటో యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు మైసయ్యయాదవ్, మహేష్, సమ్మయ్యయాదవ్, జహంగీర్, పెంటయ్యగౌడ్, రాములు, వెంకటేష్, ప్రదీప్, రమేష్, సాయిలు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

చిక్కడపల్లి: చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయ స్వామి దేవాలయం, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ లక్ష్మీగణపతి ఆలయం, డాల్ఫిన్ లేన్ హనుమాన్ ఆలయాల్లో ఆదివారం పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు కనులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు జంటలు పాల్గొని అనంతరం అన్నదానం చేశారు.

గ్రంథాలయాలు జ్ఞాన కేంద్రాలు

చిక్కడపల్లి: గ్రంథాలయాలు జ్ఞాన కేంద్రాలని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ కె.ప్రసన్నరామ్మూర్తి అన్నారు. తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు, గ్రంథాలయ ఉద్యమ ప్రముఖుడు వట్టికోట ఆళ్వారుస్వామి వర్ధంతిని ఆదివారం చిక్కడపల్లిలోని సిటీ సెంట్రల్ లైబ్రరీలో నిర్వహించారు. ప్రసన్నరామ్మూర్తి మాట్లాడుతూ.. నిజమైన ప్రజల మనిషి తన జీవితాన్ని తెలంగాణా ప్రజల కోసం అంకితం చేసిన తెలంగాణ మట్టిబిడ్డ ఆళ్వారు స్వామి సదా చిరస్మరణీయులని కొనియాడారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి (45) ఉందానగర్ – తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుని ఒంటిపైన నీలి రంగు చొక్కా, ఫ్యాంట్ ఉంది. మెడలో ఇత్తడి రూపాయి బిల్ల ఉందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించామన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంగపుత్రుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను సన్మానిస్తున్న గంగపుత్ర సంఘం మాజీ ఉపాధ్యక్షులు

ముషీరాబాద్: గంగపుత్రుల వృత్తిని కాపాడటంతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని గంగపుత్ర సంక్షేమాభివృద్ధి ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గంగపుత్ర సంక్షేమాభివృద్ధి ట్రస్ట్ చైర్మన్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ గంగపుత్ర ఆత్మగౌరవ భవన నిర్మాణ భూమి పూజ చేసినందుకు గంగపుత్ర సంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉప్పల్ భాగవత్‌లో గంగపుత్రుల కోసం 3 ఎకరాల స్థలం కేటాయించి గంగపుత్ర ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ.3 కోట్లు విడుదల చేశారన్నారు. మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చేపల పెంపకాన్ని పెద్ద ఎత్తున కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సీఎం కేసీఆర్ గంగపుత్రులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ యువజన విభాగం నగర నాయకుడు ముఠా జైసింహా, నగర గంగపుత్ర సంఘం మాజీ ఉపాధ్యక్షులు మీసాల శివప్రసాద్, ఆలిండియా గంగపుత్ర సంఘం ఉపాధ్యక్షులు పూస గోరఖ్‌నాథ్, ముషీరాబాద్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షుడు అమృత్‌రాజ్, కోశాధికారి పూస శ్రీరాములు, నాయకులు గాండ్ల శివకృష్ణ, సాయి, నర్సింగ్‌రావు, కృష్ణ తదితరులున్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వామ్యం కావాలి



ఎస్సై నాగరాజుకు వినతిపత్రం అందజేస్తున్న బస్తీ కమిటీ సభ్యులు

కవాడిగూడ: చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల అదనపు ప్రతి ఒక్కరూ సహకరించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని చిక్కడపల్లి ఎస్సై నాగరాజు దోమలగూడ తాళ్లబస్తీ వాసులకు సూచించారు. ఆదివారం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా దోమలగూడ తాళ్లబస్తీలో సందర్శించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్సై నాగరాజు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బస్తీ వాసులతో మాట్లాడుతూ.. డయల్ 100 ప్రాధాన్యత, సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని బస్తీలో ఉన్న యువత డ్రగ్స్, మద్యానికి బానిస కాకుండా ఉండేందుకు అవగాహన కల్పించారు. తాళ్లబస్తీ కమిటీ చైర్మన్ రవీందర్, అధ్యక్షుడు రాములు, బాలత్రిపుర సుందరీదేవి, ఆలయ అధ్యక్షుడు వెంకటేష్, బస్తీ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌రాజ్, కోశాధికారి సీ.హెచ్.శ్రీనివాస్‌ముదిరాజ్, కవాడిగూడ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గంగపుత్ర, బస్తీ వాసులు శివరాజ్, ఆర్.కె.శ్రీనివాస్‌ముదిరాజ్, బస్తీ కమిటీ యువజన విభాగం అధ్యక్షుడు మోహన్‌సాయిలు ఎస్సై నాగరాజుకు వినతిపత్రం అందజేశారు.

యువత సన్మార్గంలో నడవాలి..

చిక్కడపల్లి: యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ.. సన్మార్గంలో నడవాలని చిక్కడపల్లి ఎస్ఐ నాగరాజు అన్నారు. పీఎస్ పరిధిలోని దోమలగూడ సెక్టార్ తాళ్లబస్తీలో బాగ్‌లింగంపల్లి లంబాడి తాండాలో కమ్యూనిటీ పోలీసింగ్‌ను చిక్కడపల్లి పోలీసులు ఆదివారం ఏసీపీ యాదగిరి, స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, ఎస్‌హెచ్‌ఓ ఎన్.సంజయ్‌కుమార్ పర్యవేక్షణలో వారి సూచనల మేరకు నిర్వహించారు. ఎస్సై నాగరాజు, కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ.. యువత మద్యం, ధూమపానానికి బానిసలు కాకుండా లక్ష్యం కోసం పాటుపడాలని సూచించారు.

బీఆర్ఎస్‌లోకి పలువురి నేతల చేరికలు



అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తో నేతలు

అంబర్‌పేట: బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఉంటుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. ఆదివారం బాగ్‌అంబర్‌పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన జమ్మిచెట్టు బాలరాజు పలువురు నాయకులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే వారిని ఆహ్వానించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ రోజు రోజుకు పటిష్టమవుతుందని పేర్కొన్నారు. చంద్రమోహన్, రవీందర్‌రావు, సంతోష్, రమేష్ నాయక్, రవీందర్, అరుణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ 40 నంబరు బస్సును పాతరూట్‌లోనే నడపాలి

అశోక్‌నగర్ చౌరస్తాలో యూటర్న్‌ను రద్దు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు, హైదరాబాద్ జిందాబాద్ కార్యకర్తలు

ముషీరాబాద్: నియోజకవర్గంలోని అశోక్‌నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ పోలీసులు నాలువైపుల దారిని యూటర్న్‌గా మార్చినందున 40వ నెంబరు బస్సు అశోక్‌నగర్ నుంచి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్, నారాయణగూడ చౌరస్తా మీదుగా వెళ్తుందని దీనివల్ల వేలాది మంది ప్రయాణికులకు అదనంగా పది నిమిషాల పాటు సమయం వృథా అవుతుందన్నారు. అశోక్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాలకు బస్సు సౌకర్యం లేకుండా పోతోందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ జిందాబాద్ కవాడిగూడ, భోలక్‌పూర్ కమిటీల ఆధ్వర్యంలో బ్యానర్‌పై సంతకాలు చేసి నిరసన వ్యక్తం చేశారు.

- సనత్‌నగర్, సికింద్రాబాద్, ముషీరాబాద్, హిమాయత్‌నగర్ నియోజకవర్గాలకు చెందిన ప్రజలకు పబ్లిక్ ట్రాన్స్‌ఫోర్ట్‌గా 40వ నెంబర్ ఆర్టీసీ బస్సు ప్రయోజనకరంగా ఉండేదన్నారు.
- ప్రజా రవాణాకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని మొత్తం నగరంలో ఏకైక రవాణా సాధనం ఆర్టీసీ బస్సు మాత్రమేనని 40వ నెంబర్ ఆర్టీసీ బస్సు ప్రయాణానికి అశోక్‌నగర్ చౌరస్తాలోని యూటర్న్ అంతరాయంగా మారిందన్నారు.
- ఈ యూటర్న్‌ను తొలగించి 40వ నెంబరు బస్సును తిరిగి పాతరూట్‌లోనే నడిపేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్ జిందాబాద్ నగర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరావు, కవాడిగూడ, భోలక్‌పూర్ డివిజన్ కార్యదర్శి మోహన్, నగర ఉపాధ్యక్షుడు ఆర్.ఈశ్వర్‌బాబు, శ్రీనివాస్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



అడ్డగుట్ట: అడ్డగుట్టలోని ఎంసీపీఐ(యూ) కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి తాండ్ర కుమార్ వర్ధంతి సభ వాల్‌పోస్టర్‌ను ఆదివారం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మల్లేష్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 14 నుంచి 20 తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోయే అమరజీవి తాండ్ర కుమార్ వర్ధంతి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 14న మియాపూర్‌లో జరిగే తాండ్ర కుమార్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, రాజేష్, రాజు, లక్ష్మణ్, రాజమణి, జయశ్రీ, యాదగిరి పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో గడపడం ఆహ్లాదాన్నిస్తుంది : తలసాని

అడ్డగుట్ట: విధి నిర్వహణలో భాగంగా నిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులు కొంత సమయాన్ని కుటుంబ సభ్యులతో గడిపేందుకు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని ఆర్ఆర్‌సీ గ్రౌండ్‌లో హెచ్‌డీహెఫ్‌సీ బ్యాంకు ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులతో నిర్వహించిన జోష్ క్రీడా ఈవెంట్‌కు ఆయన హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో ఒక వేదిక చేసుకొని కలుసుకోవడం ఆహ్లాదం, సంతోషంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల మధ్య స్నేహబంధాలు బలపడటమే కాక పని ఒత్తిళ్ల నుంచి కొంత ఉపశమనం పొందే అవకాశం ఉంటుందన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల వారిని అభినందించారు. బ్యాంకు ప్రతినిధులు డీవీఎస్. రాజు, బద్రి విశాల్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి

సనత్‌నగర్: అర్హులైన ప్రతిఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బేగంపేట డివిజన్‌కు చెందిన మహ్మద్ రహీముద్దీన్‌కు మంజూరైన రూ.1.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రాలను ఆదివారం మంత్రి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మహ్మద్ రహీముద్దీన్ ఆస్పత్రిలో చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక నేత నెరేళ్ల శేఖర్‌ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి సహకారంతో మంత్రికి విన్నవించారు. మంత్రి మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి, కార్పొరేటర్ మహేశ్వరి, బీఆర్ఎస్ నాయకుడు శేఖర్‌ముదిరాజ్‌కు రహీముద్దీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.